# ఆధ్యాత్మికతతో ప్రశాంతత



భక్తులకు హితబోధ చేస్తున్న స్వామి చిదానందగిరి

కంటోన్మెంట్,నవంబర్ 3: ఆధ్యాత్మిక ఆశయాలు ఉన్నవారు భౌతికవాద సంస్కృతి యొక్క విషపూరిత వాతావరణం నుంచి తానను తాను రక్షించుకోవాలని యోగాదసత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు స్వామి చిదానందగిరి పేర్కొన్నారు. కంటోన్మెంట్ ప్రాంతం బాలంరాయిని క్లాసిక్ గార్డెన్‌లో ఆదివారం సొసైటీ ఆధ్వర్యంలో నేటి ప్రపంచంలో 'క్రియా యోగా విలువ, ఔచిత్యం' అనే అశంపై ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతదేశ పర్యటనలో ఉన్న స్వామి చిదానందగిరి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఉత్కృష్టమైన ప్రయోజనం కలిగించే ఈ కృత్రిమ జీవనం వల్ల కలిగే వ్యాధుల నుంచి మనల్ని మనం విముక్తులను చేసుకొని సాధనాన్ని అర్థం చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ సమయాన్ని వెచ్చించాలని తద్వారానే నిజమైన శారీరక, మానసిక ఆధ్యాత్మిక స్వస్థతను సాధించగలమని పేర్కొన్నారు. పరమహంస యోగానంద చెప్పినట్లుగా ఓ వ్యక్తిని అర్థం చేసుకోవడం మొదలు పెట్టిన వారికి తాము కేవలం భౌతికమైన జీవి కాదని అర్థమవుతుందని తెలిపారు. ప్రపంచంలోని పరిస్థితులకు అనుగుణంగా తనను తాను మలుచుకోవాని సూచించారు.ఈ కార్యక్రమంలో స్వామి విశ్వానందగిరి, స్వామి స్మరానందగిరి, స్వామి ఈశ్వరానందగిరిలతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**SRI VENKATESHWARA PERUMAL DEVASTHANAM.**
**Koneru Street, Shivajinagar. Secunderabad**

**SHORT TENDER NOTICE**

**R.C.No: 38** **Dated: 02-11-2019**

e-procurement Tenders are invited for procurement of Provisions for a period of one Year From 01-01-2020 to 31-12-2020 as detailed in Tender Schedules of Sri Venkateshwara Perumal Devasthanam, Koneru Street, Shivajinagar, Secunderabad For all details visit on to the website: https://tender.telangana.gov.in. for further details contact Phone No's. **Sd/- Executive Officer**